బీఆర్ఎస్‌లో చేరుతున్న వెంకటేశ్‌కు కండువా కప్పుతున్న మాజీ ఎమ్మెల్యే దాసరి

బీఆర్ఎస్‌లో చేరిక

సుల్తానాబాద్, ఏప్రిల్ 15 : బీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షుడు తోట వెంకటేశ్ మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్, మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి సమక్షంలో బీఆర్ ఎస్‌లో చేరారు. వెంకటేశ్‌కు గులాబీ కండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడారు. పార్టీలో కష్ట పడ్డ వారికి సముచిత స్థానం ఉంటుంద న్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపు నిచ్చారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజలకు అందుబాటు లోకి వచ్చాయన్నారు. కాంగ్రెస్ పాలనలో పథకాలకు పాతర వేసి ప్రజలను ఇబ్బం దులకు గురిచేస్తున్నారని తెలిపారు. పార్ల మెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పి బీఆర్ఎస్‌కు పట్టం కట్టా లన్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ విజయానికి తన వంతుగా కృషి చేస్తానని వెంకటేశ్ తెలిపారు.

దీక్షకు బీఆర్ఎస్ నాయకుల సంఘీభావం

సంఘీభావం తెలుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

సుల్తానాబాద్‌రూరల్,ఏప్రిల్15:ఇసుక రీచ్‌లతో భూగర్భ జలాలు అడుగంటి పోయి రాబోయే తరాలకు తాగునీరు, సాగునీరు లేక ఇబ్బందులు పడాల్సి వస్తుందని గట్టెపల్లి గ్రామ మానేరు పరిర క్షణ సమితి ఆధ్వర్యంలో చేపటిన దీక్షకు మద్దతు తెలిపారు బీఆర్ఎస్ నాయకులు. మండలంలోని గట్టెపల్లి మానేరు వాగు లోని ఇసుక రీచ్ వద్ద గ్రామ మానేరు పరిరక్షణ సమితి, గ్రామస్తులు, యువ కులు, తదితరులు ఇసుక రీచ్‌ను తొలగిం చాలని దీక్ష చేపట్టారు. దీక్ష శిబిరాన్ని బీఆ ర్ఎస్ నాయకులు సోమవారం సంద ర్శించి, సంఘీభావం తెలిపారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడారు. ఇసుక రీచ్‌లను వెంటనే రద్దు చేయాలని బీఆర్ ఎస్ మండల ప్రజాప్రతినిధులు డిమాండ్ చేశారు. లేని పక్షంలో అన్ని మానేరు పరి వాహక గ్రామాల ప్రజలతో కలిసి ఉద్యమిస్తామని హెచ్చరించారు. అక్కడే వంట వార్పు చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ శ్రీలం శంకర్, బీఆర్ఎస్ నాయ కులు పురం ప్రేమ్‌చందర్‌రావు, బుర్ర శ్రీనివాస్ గౌడ్, తాళ్లపల్లి మనోజ్‌గౌడ్, సూర శ్యామ్, రాజమౌళి, రమణ, నాయ కులు, గ్రామస్తులు, తదితరులు ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్ కేసులో 52మందికి జరిమానా

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 15: డ్రంకెన్ డ్రై వ్‌లో పట్టుబడిన 52మందికి సోమవా రం గోదావరిఖని సెకం డ్ అడిషనల్ మెజి స్ట్రేట్ వెంకటేశ్ దుర్వ రూ. 1,06,000 జరిమానా విధించినట్లు రామగుండం ట్రాఫీక్ సీఐ పీ రాజేంద్రప్రసాద్ తెలి పారు. కొంత కాలంగా నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడగా మెజిస్ట్రేట్ ముందు హాజరు పరిచారు. జరిమానాతో పాటు , ఇద్దరికి మూడు రోజుల జైలు శిక్ష విధించినట్లు తెలిపారు. అంతకుముందు సీఐ ట్రాఫీక్ పోలీస్టేషన్‌లో మందుబాబు లకు కౌన్సిలింగ్ చేశారు. మద్యం తాగి వాహనం నడిపితే జరిగే అనర్థాలను వివ రించారు. డ్రంక్‌అండ్‌డ్రైవ్‌లో దొరికిన వా రికి జరిమానాతో పాటు జైలుశిక్ష, లైసె న్స్ రద్దుకు ఆదేశిస్తామని హెచ్చరించారు.

నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు

పోలీస్ బందోబస్తు ఏర్పాటుపై సూచనలు చేస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

- పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్
- 18 నుంచి 25 వరకు నామినేషన్ల స్వీకరణ

పెద్దపల్లి, ఏప్రిల్15: పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను సజావుగా సాగేలా సంబంధిత అధికారులు అవసర మైన చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజక వర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ సూచించారు. నామినేషన్ల స్వీకర ణకు తీసుకోవాల్సిన చర్యలపై కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్లు జే అరుణశ్రీ, జీవీ శ్యామ్ ప్రసాద్‌లాల్‌తో కలిసి కలెక్టర్ సోమవారం సంబంధిత అధికారులతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డారు. లోక్‌సభ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ ఈనెల 18 నుంచి 25 వరకు ఉంటుందన్నారు. సమీకృత కలెక్టరేట్‌లోని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని వివరించారు. నామినేషన్ల స్వీకరణ సమయంలో పరిశీలించాల్సిన పత్రాలు, అభ్యర్థులకు అందించాల్సిన సూచనలు, ఎన్నికల కమిషన్ నిర్దేశించిన మార్గదర్శకాలు, తదితర అంశాలను అధికారులకు వివరించారు. పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ ఫారం 2ఏ, అఫిడవిట్ సమ ర్పించాల్సి ఉంటుందన్నారు. అభ్యర్థి అఫిడవిట్ ఫారం 26లో పార్టీ పేరు, పార్లమెంటరీ నియోజక వర్గం పేరు, రాష్ట్రం పేరు, ఓటరు జాబితాలో పార్ట్, క్రమ సంఖ్య వివరాలు, పెండింగ్ క్రిమినల్ కేసుల వివరాలు, ఆస్తులు, అప్పుల వివరాలు, వృత్తి, విద్యా ర్హతలు, ఇతర వివరాలు పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. నామినేషన్ ప్రక్రియలో పని చేస్తున్న అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండా లన్నారు. ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలించాలని, నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. సమావేశంలో కలె క్టరేట్ ఏవో శ్రీనివాస్, ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్ ప్రవీణ్, ఈడీఎం కవిత, రెవెన్యూ, సంబంధిత అధి కారులు పాల్గొన్నారు.

పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

పార్లమెంట్ నామినేషన్ల ప్రక్రియ సజావుగా నిర్వ హించేందుకు పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఎన్ని కల రిటర్నింగ్ అధికారి ముజామ్మిల్‌ఖాన్ సూచిం చారు. కలెక్టరేట్ ప్రవేశ ద్వారం నుంచి రిటర్నింగ్ అధి కారి చాంబర్ వరకు చేయాల్సిన భద్రత ఏర్పాట్లను ఏసీపీ గజ్జి కృష్ణతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. నామి నేషన్ సమయంలో కలెక్టరేట్ వద్ద పటిష్ట పోలీస్ బందోబస్తు ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. రిట ర్నింగ్ అధికారి చాంబర్ నుంచి 100 మీటర్ల పరిధి లో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల ప్రకారం బందో బస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమం లో పెద్దపల్లి సీఐ కృష్ణ, ఎస్ఐ లక్ష్మణ్‌రావు, కలెక్టరేట్ ఏవో శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

వడ్డీ వ్యాపారులపై నిఘా

- గతంలో కేసులున్న వారి దందాలపై ఆరా
- తాజాగా కమాన్‌పూర్‌లో ఓ వడ్డీ వ్యాపారిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

కమాన్‌పూర్, ఏప్రిల్ 15: రామగుండం కమిషన రేట్ పరిధిలో వడ్డీ వ్యాపారులపై పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారు. గతంలో కేసులు నమోదైన వారి దందాలపై ఆరా తీస్తున్నారు. ఇదే కోవలో పోలీసులు కమాన్‌పూర్‌లోని ఓ వడ్డీ వ్యాపారిని ఆదివారం రాత్రి అదుపులోకి తీసుకుని విచారించారు. అలాగే మరి కొందరిని సైతం అదుపులోకి తీసుకునేందుకు పోలీ సులు ఉద్యుక్తులవుతున్నారు.

ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకొని పలు వురు వ్యాపారులు అధిక మొత్తంలో వడ్డీల రూపంలో వసూలు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. రుణాల కింద భూములు, ఇళ్లకు సంబంధించిన పత్రాలను బలవంతంగా కుదువ పెట్టుకున్నట్లు పలు చోట్ల పిర్యా దులు రావడంతో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసుశాఖ ఈ చర్యలకు పూనుకున్నట్లు తెలిసింది. రామగుండం కమిషనరేట్ పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా పట్టణాల్లో, పల్లెల్లో ఎక్కడైన అక్రమ వడ్డీ వ్యాపారం చేసే వారు ఎవరున్నారు..? వారి వివ రాలు సేకరిస్తూ వారి ఇండ్లపై దాడులు నిర్వహించే కార్యక్రమానికి పోలీసుశాఖ శ్రీకారం చుట్టినట్లు తెలి సింది. అవసరాల కోసం అధి క వడ్డీలకు అప్పులు తీసుకొని అనేక బీద కుటుంబాలు వీధినపడుతు న్నాయి. వ్యవసాయ భూముల పట్టా పాసు బుక్కులు, బాండ్ పేపర్లు, వ్యక్తిగత ఆస్తు లు, ప్లాట్లు , వాహనాలు ఇలా తదితర స్థిర,చర ఆస్తులకు సంబం ధించిన ధ్రువీకరణ పత్రాలను, బంగారం కుదువ పెట్టుకోవడం, ప్రామిసరీ నోట్లు రాయించుకోవడం, ఏటీఎం కార్డులు తీసుకుని వడ్డీ వ్యాపారులు పేదల అవసరాలను ఆసరాగా తీసుకుని అధిక వడ్డీలకు రుణాలు ఇస్తూ వారిని దగా చేస్తున్నారనే ఆరోపణలు వస్తూనే ఉన్నాయి.

వడ్డీ వ్యాపారులు ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే సంబంధిత ఠాణాల్లో ఫిర్యా దు చేయాలని పోలీసులు ప్రజలను కోరుతున్నారు.

నేడు బీఆర్ఎస్ సమావేశం

మంథని, ఏప్రిల్15: మంథని పట్టణం లోని ఎఎల్‌బీ గార్డెన్(నేడు) మంగళవారం ఉదయం 10 గం.లకు మంథని నియోజక వర్గం బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశం నిర్వహించబడుతుందని మంథని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్ చార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈ సమావేశంలో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్, భూపాల పల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్ పాల్గొంటారని, నియోజకవర్గంలోని బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయ కులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ధాన్యం కొనుగోలు కేంద్రం తనిఖీ

రామగిరి, ఏప్రిల్ 15: రత్నాపూర్ లోని ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంథని ఆర్డీవో హనుమా నాయక్ సోమవారం తనిఖీ చేశారు. ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా చూసుకోవాలన్నారు. తాగునీటి సమ స్య లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఆయన వెంట తహసీల్దార్ రాంచందర్ రావు, డీటీ రాకేశ్, సిబ్బంది ఉన్నారు.

మతోన్మాద శక్తులను ఓడిద్దాం

గోదావరిఖని, ఏప్రిల్ 15: పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద శక్తులను డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి సభ్యులు మద్దెల దినేశ్ పేర్కొ న్నారు. సోమవారం స్థానిక భాస్కరరావు భవన్‌లో పార్లమెంట్ ఎన్నికలు-సామాజిక శక్తుల కర్తవ్యం జిల్లా సదస్సును ఈ నెల18న గోదావరిఖనిలోని గంగానగర్ స్వాగత్ ఫంక్షన్ హాలులో నిర్వహిస్తున్నామని తెలిపారు. సదస్సు కరపత్రాలను డీహెచ్‌పీఎస్ నాయకులు కే.రాజారత్నం, ఎర్రల రాజయ్య, శనిగరపు చంద్రశే ఖర్ రాజేశ్వరరావులతో కలిసి విడుదల చేశారు. అనంతరం దినేశ్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో లౌకిక శక్తులకు ఓట్లు వేయా లన్నారు. దేశంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక ప్రజాస్వా మ్యాన్ని లూటీ చేస్తూ దేశ సంపదను పూర్తిగా కార్పొరేట్ శక్తులకు ధారాదత్తం చేస్తున్నదని ఆరోపించారు. బీజేపీ పదేళ్ల అధికారంలో కేవలం అట్టడుగు బలహీన వర్గాలు, దళితులు, మహిళలపై తీవ్ర స్థాయిలో దాడులు, దౌర్జన్యాలు జరుగుతున్నాయన్నారు. బీజేపీ పాలిత రాష్ట్రాలలో 300 రెట్లు దళితులపై దాడులు పెరిగాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో మనువాదం, మతోన్మాద శక్తులకు ఓటుతో గుణపాఠం చెప్పాలని, మరోసారి అధికారంలోకి రానివ్వకుండా లౌకిక, అభ్యుదయ ప్రజాస్వామ్య శక్తులను మాత్రమే బలపరచాలని పిలుపునిచ్చారు.

పేద విద్యార్థికి చేయూత

పెద్దపల్లిరూరల్, ఏప్రిల్15: మండలంలోని హన్మంతునిపేటకు చెందిన పేద కుటుంబం మియ్యాపురం భాగ్యలక్ష్మి-రమేవ్ దంప తుల కుమార్తె దివ్య డీఎస్సీ పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నది. ఆమెకు చదువుకోవడానికి అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఏగో శపు కుమార్‌గౌడ్ చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు అందజేసి మాన వతను చాటుకున్నారు. కార్యక్రమంలో ట్రస్టు అధ్యక్షుడు ఏగోశపు సదయ్యగౌడ్, నాయకులు గుర్రం పరుశురాంగౌడ్, తీగల సతీశ్, గుర్రం సతీశ్, మ్యాడగోని శ్రీనివాస్, చాట్ల రాకేశ్, వడ్లకొండ రమే శ్ గౌడ్, తీగల రమేశ్, ముత్యం శ్రీనివాస్, గుర్రం సదయ్య, కిర ణ్‌గౌడ్, సతీశ్ గౌడ్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

పుస్తక విక్రేతలు దరఖాస్తులు సమర్పించాలి

పెద్దపల్లి కమాన్, ఏప్రిల్ 15 : జిల్లాలో ఒకటి నుంచి పదో తర గతి వరకు అన్ని మీడియంల ప్రభుత్వ పాఠ్య పుస్తకాల విక్రయానికి ఆసక్తి గల వారు ఈ నెల 26లోగా దరఖాస్తులు సమ ర్పించాలని డీఈవో డీ మాధవి సోమవారం ఒక ప్రకటనలో తెలి పారు. పాఠశాల విద్యా సంచాలకుల ఆదేశాల ప్రకారం 2024-25 లో అన్ని మీడియంలలో ప్రభుత్వ పాఠ్య పుస్తకాలు విక్ర యించేందుకు ఆసక్తి గల వారు దరఖాస్తుతో పాటు రూ. వెయ్యి డీడీని జిల్లా విద్యాశాఖ అధికారి, పెద్దపల్లి పేరున తీసి ఈ నెల 26లోగా సమర్పించి అనుమతి పొందాలని సూచించారు..

రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ముత్తారం, ఏప్రిల్ 15: ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతుపెద్ది కిషన్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎన్నికల మేనిపేస్టోలో రైతులకు రెండు లక్షల రుణమాఫీ, పండించిన వరిపంటకు రూ. 500 బోనస్ ప్రకటించారని, కానీ అధికారంలోకి వచ్చి ఇప్పటి వరకు వాటిపై ఎలాంటి ప్రకటన చేయలేదని పేర్కొన్నారు. రైతులు ఖరీఫ్ సీజన్‌లో వరిపంట సాగుచేస్తే నీరులేక పంటలు నష్టపోయారని, దాదాపు 75 శాతం రైతులు వరికోతలు కోసి కొనుగోలు కేంద్రాలకు తరలించారని పేర్కొన్నారు. రైతులకు బోనస్ ఇస్తారో లేదో అనే సందేహాలు ఉన్నాయని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు పండిం చిన ధాన్యానికి బోనస్ అందించాలని డిమాండ్ చేశారు

హెచ్ఎంపై డీఈవోకు విద్యార్థి ఫిర్యాదు

జ్యోతినగర్, ఏప్రిల్ 15: ఎన్టీపీసీ టీటీఎస్‌లోని జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడిపై తొమ్మిదో తరగతి విద్యార్థి గుమ్ముల మునికిషోర్ డీఈవోకుఫిర్యాదు చేశారు. ఎన్టీపీసీ అన్న పూర్ణకాలనీకి చెందిన విద్యార్థి తండ్రి రాజేశం అనారోగ్యానికి గురికాగా, సేవలు చేయడంతో పాఠశాలకు గైర్హాజరైనట్లు తెలి పారు. దీంతో పాఠశాల హెచ్ఎం ఈ విద్యా సంవత్సరం పూర్తితో జరుగుతున్న వార్షిక పరీక్షలను రాయనివ్వడం లేదని ఫిర్యాదు చేశారు. తన భవిష్యత్ దృష్ట్యా న్యాయం చేయాలని విద్యార్థి డీఈ వోకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పాఠశాల హెచ్ఎం జయరాజును వివరణ కోరగా విద్యార్థి పాఠశాలకు గైర్హా జరుతో ఈ విద్యాసంవత్సరం హాజరుశాతం 24శాతం ఉందని, గత మార్చి 20న విద్యార్థి పేరును తొలగించినట్లు తెలిపారు.

కమాన్‌పూర్‌లో విమానం చక్కర్లు..!

కమాన్‌పూర్, ఏప్రిల్ 15: మండలంలోని పలు గ్రామాలపై సోమవారం ఓ విమానం అత్యంత తక్కువ ఎత్తులో పలుమార్లు చక్కర్లు కొట్టింది. ఈ విమానం ఎందుకు ఇంత తక్కువ ఎత్తులో తిరుగుతోందోనని ప్రజలు చర్చించుకున్నారు. రక్షణశాఖకు సంబంధించిందా లేదా కూంబింగ్ గురించా అని మండల ప్రజలు పలు సందేహాలను వ్యక్తం చేశారు. ఇటీవల మంథని నియోజక వర్గంలోని ముత్తారం, ఇతర మండలాల్లో ఇలా విమానం తక్కువ ఎత్తులో సంచరించిన సందర్భాల ఉన్నాయి. ఈ విషయమై కమాన్‌పూర్ పోలీసులను సమాచారం అడుగ్గా తమకు కూడా ఎలాంటి సమాచారం లేదన్నారు..

వడదెబ్బతో రైతు మృతి

మొగిలి రమేశ్(ఫైల్)

ముత్తారం, ఏప్రిల్ 15: తన పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి ఓ రైతు వడదెబ్బతో మృతిచెందిన ఘటన ఓడేడ్‌లో జరిగింది. కుటుం బ సభ్యుల వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మొగిలి రమేశ్ (45)కు గ్రామశివారులోని మానేరు అవతలి వైపు భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం కలికోటపల్లి శివారులో పొలం ఉంది. అయితే ఆదివారం ఉద యం 10 గంటలకు నీళ్లు పెట్టేందుకు వెళ్లాడు. సాయంత్రమైనా ఇంటికి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు పొలం వద్దకు వెళ్లారు. అప్పటికే మానేరులో అచేతనంగా పడిఉండడంతో వెంటనే దవాఖానలకు తరలిస్తుండగా మార్గం మధ్యలో మరణించినట్లు తెలిపారు. రమేశ్‌కు భార్య, కూతురు, కొడుకు ఉన్నారు. మృతుని కుంటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని ప్రజలు కోరారు.

ఉపాధి హామీలో మేట్లకు పని కల్పించాలి

పెద్దపల్లి టౌన్, ఏప్రిల్ 15: పెద్దపల్లి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఉపాధి హామీ పథకంలో అనుభవజ్ఞులైన సీనియర్ మేట్లకు పని అవకాశాలు కల్పించాలని సీఐటీయూ జిల్లా నాయ కుడు సీపెల్లి రవీందర్ కోరారు. జిల్లాలో చేపట్టిన ఉపాధి హామీ పథకంలో అక్రమాలు జరుగుతున్నాయని, వాటిపై సమగ్ర విచా రణ చేయడంతోపాటు సీనియర్ మేట్స్‌కు తప్పనిసరిగా పని కల్పించాలని కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు.

ఓటు హక్కు వినియోగించుకోవాలి

సుల్తానాబాద్‌రూరల్,ఏప్రిల్15: వయోజనులు ఓటు హక్కు వినియోగించుకోవాలని తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి కోరారు. గర్రెపల్లిలో ఉపాధి హామీ పనులు చేస్తున్న కూలీలకు ఓటు హక్కుపై అవగాహన కల్పించారు. ఎలాంటి ప్రలోభాలకు ప్రభావితం కాకుండా ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియో గించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యద ర్శన్‌రావు, ఆర్ఐ స్వాతి, పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్, బీఎల్ వోలు, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★KFC Hiring P/F Time Jobs in Hyd. SSC Pass, 18 yrs Abv. M&F. 13k with Food & Accom. PF/ Medical/ Bonus/ Incentive. Ph: 9392526486, 9704449461, 8688442326.
NT-136-All

CHANGE OF NAME

★I, MUJTABA AWARIS, R/o. 3-5-119, Osmanpura, Karimnagar, TS, Have changed my name as MUJTABA AWAIS, S/o. KHAJA KHUTUBUDDIN
NT-328856

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

పద్మశాలీల అభ్యున్నతికి కృషి

కోల్‌సిటీ, ఏప్రిల్ 15: పద్మశాలీ కులస్తు ల అభ్యున్నతికి కృషి చేస్తానని ఎమ్మెల్యే ఎంఎస్ రాజ్‌ఠాకూర్ అన్నారు. గోదావరిఖని మార్కం డేయ కాలనీలోని ఫంక్షన్ హాలులో సోమ వారం పద్మశాలీ సేవా సంఘం ప్రత్యేక సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మె ల్యే మాట్లాడారు. పద్మశాలీ సేవా సంఘం ఫంక్షన్ హాలు నిర్మాణం పూర్తి చేస్తామని చెప్పారు. ఈ ప్రాంతంలో పద్మశాలీ వ్యాపా రుల కోసం ప్రభుత్వపరంగా సహకారం అందిస్తానన్నారు. ఈ సందర్భంగా పలువు రు కాంగ్రెస్‌లో చేరగా, ఎమ్మెల్యే వాకి కండు వాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సం ఘం జిల్లా ఉపాధ్యక్షుడు గుండేటి రాజేశ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయ కులు వడ్డెపల్లి దినేశ్, మాటేటి మౌనిక, సతీశ్, వేణు, కాంగ్రెస్ కార్పొరేటర్లు మహంకాళి స్వా మి, కొలిపాక సుజాత, ముస్త ఫా, బొంతల రాజేశ్, నాయకులు వెంగల బాపు, దాసరి ఉమ సాంబమూర్తి, పాతపెల్లి ఎల్లయ్య, పెద్దెల్లి ప్రకాశ్, తిప్పారపు శ్రీనివాస్, గట్ల రమేశ్, సత్యనారాయణ ఉన్నారు.

కుల సంఘంలో రాజకీయ ప్రకంపనలు

కాగా, పద్మశాలీ కుల సంఘం నాయకులు కొందరు రాజకీయ పార్టీ కండువాలు కప్పు కోవడంపై ఆ సంఘం సీనియర్ నాయకులు, కులస్తులు తీవ్రంగా ఖండించారు. చరిత్రలో మరెక్కడా లేనివిధంగా ఒక కుల సంఘం నాయకులు పార్టీ కండువాలు కప్పుకొని రాజ కీయ పార్టీకి అనుబంధంగా మార్చారంటూ విమర్శలు గుప్పించారు. ఈ చేరికలతో కుల సంఘంలో ఒక్కసారిగా విభేదాలు పొడచూ పాయి. సంఘాన్ని విచ్ఛిన్నం చేయడానికే ఇదంతా జరిగిందంటూ ఆరోపణలు వచ్చా యి. పద్మశాలీ కులస్తుల అభిప్రాయాలు పరి గణనలోకి తీసుకోకుండా ఏకపక్షంగా రాజ కీయ పార్టీలో చేరడంను సంఘం రాష్ట్ర కమిటీ దృష్టికి కూడా తీసుకవెళ్లారు. రామ గుండం పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటివ రకు ఏ కుల సంఘం కూడా పార్టీ కండు వాలు కప్పుకోలేదనీ, పద్మశాలీ సంఘంలో మాత్రమే ఇలాంటి విచిత్ర పరిణామం కుల స్థుల మనోభావాలను దెబ్బతీస్తుందని పేర్కొ న్నారు. కులస్థులను అడగుకుండా తీసుకున్న నిర్ణయంను ఖండిస్తున్నట్లు తెలిపారు. ఏదిఏ మైనా ఈ చేరికల పరిణామం పద్మశాలీ సంఘంలో ఆందోళనకర వాతావరణంకు తెర లేపినట్లయింది.

కరాటే పోటీల్లో బంగారు పతకాలు

క్రీడాకారులను అభినందిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

సుల్తానాబాద్, ఏప్రిల్ 15 : రాష్ట్రస్థాయి లో జరిగిన సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫూ చాంపియన్ షిప్‌లో సుల్తానాబాద్ పట్టణానికి చెందిన ఆరుగురు క్రీడాకారులు 11 బంగారు పతకాలు సాధించారు. వీరిని మాజీ జడ్పీ టీసీ, బీఆర్ఎస్ నాయకుడు డాక్టర్ అయిల రమేశ్, వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం అభినందించారు. ఈ సందర్భం గా డాక్టర్ రమేశ్ మాట్లాడారు. ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించడంలో ఎల్లప్పు డు ముందుంటామన్నారు. కరాటేలో విద్యా ర్థులను తీర్చిదిద్దుతున్న మంకీ ఫస్ట్ కుంగ్ ఫూ అకాడమీ మాస్టర్ సతీశ్‌ను ప్రత్యేకంగా అభి నందించారు. పతకాలు సాధించిన వారిలో హర్షవర్ధన్, రిషివర్ధన్, హన్విక, హార్థిక్, శ్రీహాన్, అభినయ్ ఉన్నారు. కార్యక్రమంలో మంద శ్రీనివాస్, అమిరిశెట్టి తిరుపతి, పల్ల సురేశ్, రాజేంద్రప్రసాద్, పల్ల శ్రీనివాస్, సిరి పురం రమేశ్, ఆవుల శివ, సామల హరికృష్ణ తదితరులున్నారు.

మాధవరావుపై కేసుతో ఎమ్మెల్యే సంబంధం లేదు

ధర్మారం,ఏప్రిల్15:బీఆర్ఎస్ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి సల్వాజి మాధవరావుపై పెట్టిన ఎస్సీ అట్రాసిటి కేసుతో ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎలాంటి సంబంధం లేదని యూత్ కాంగ్రెస్ మండల నాయకుడు సోగాల తిరుపతి తెలిపారు. తమ కుమారుడు మాధవరావుపై అట్రాసిటి కేసును ఎమ్మెల్యే లక్ష్మణ్ కుమార్ పెట్టించాడని అతని తల్లిదండ్రులు రెండు రోజుల క్రితం ఆరోపించిన నేపథ్యంలో తిరు పతి స్పందించారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మాట్లా డారు. మాధవరావుకు తనకు వ్యక్తిగతంగా జరిగిన గొడవ అని, పార్టీకి గాని, ఎమ్మెల్యేకు గాని ఎలాంటి సంబంధం లేదని తిరుపతి పేర్కొన్నారు. ఆయన వెంట గాగి రెడ్డి తిరుపతి రెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదాల నివారణ పై అవగాహన కల్పిస్తున్న ఫైర్ సిబ్బంది

'ఖని'లో అగ్నిమాపక వారోత్సవాలు

ఫర్టిలైజర్‌సిటీ, ఏప్రిల్ 15: అగ్నిమాపక వారోత్స వాల్లో భాగంగా సోమవారం గోదావరిఖని ఆర్టీసీ డిపో, బస్టాండ్ ఆవరణలో సిబ్బందికి, ప్రయాణికు లకు గోదావరిఖని ఫైర్ స్టేషన్ ఆధ్వర్యంలో అగ్నిమా పక నివారణ చర్యలపై అవగాహన కార్యక్రమం జరి గింది. అగ్నిప్రమాదం జరిగినప్పు